# వెండితెర బొమ్మ

పురాణపండ రంగనాథ్



మద్రాసు మహానగరంలో సినీ పక్షుల కేంద్రమైన పాండీ బజారులో నిద్ర గన్నేరు చెట్టుక్రింద కూర్చుని "రాజు" బీడీని తెగ కాలుస్తున్నాడు. తన ఆలోచనకు ఒక రూపమీయాలనే తాపత్రయంలో రాజు బీడీ రూపాన్ని మార్చేస్తున్నాడు. నుసిఅయిన బీడీ బెంగగా రాలిపోతోంది. 'రాజు పొడుగ్గా నల్లగా వుంటాడు. బక్కచిక్కిన శరీరం, రక్తనాళాలు చర్మంపై కనబడతాయి. మాసిన తెల్లచొక్కా చాకిరేవుకే నోచుకోలేదన్నట్లు దిగాలుపడి వ్రేలాడుతోంది. జనం ఎవరిధ్యాసలో వారు తిరుగుచున్నారు. తమ ధ్యేయాన్ని చేరాలనే తపనలోనే ప్రపంచమంతా యెంతో వైవిధ్యాన్ని సంతరించుకుంటుంది. ఆకాశంలో సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. రాజు సినిమాలకు ఎక్స్ట్రా నటీ నటులను 'సప్లయి' చేస్తుంటాడు.

అతని భార్యకు ప్రసవసమయం. సరిగా డబ్బుల్లేవు. వేసవి కావడంవల్ల పెద్ద నటీ నటులు, 'వేసవి విశ్రాంతులకు' పోవడంవల్ల 'కాల్ షీట్స్' యేమీ లేక డబ్బు కిట్టడంలేదు. ఆ నెలలో మొదటి కాల్ షీటిదే.

కొత్త 'ప్రొడ్యూసర్' వచ్చాడు పిక్చర్‌ను 'సెక్స్' మయంగా తీసి సినీరంగలో స్థిరపడి పోవాలని వచ్చాడు. పిక్కబలం, అవయవాల పొందిక, అందం, పెద్ద పెద్ద కళ్ళుగల అమ్మాయిలకోసం గాలిస్తున్నాడు. అయినా ఆమె కథానాయికగాకాదు. కథానాయికను చేయాలనే అభిప్రాయమూ నిర్మాతకు లేదు. కాని చాల అందమైన చలాకీ అమ్మాయి కావాలి. రాజుమీద ఆ భారం పడింది. డబ్బు బాగా యిస్తానన్నాడు. పైగ కథానాయికవలె ఉండాలనే ఓ నిబంధన కూడా పెట్టాడు.

దర్శకుని కోరికలూ, ఆశలూ, అభిరుచులు తెలిసిన రాజు అమ్మాయికోసం గాలిస్తున్నాడు.

ఆఖరి బీడీని ఆఖరి దమ్ము లాగిపారేస్తూ జేబులో వున్న అడ్రసుల పుస్తకం తీసి ఓసారి చూసుకున్నాడు.

*   *   *

సెట్టింగ్‌లో 'వర్క్'లో చాలా భాగం పూర్తయింది. 'కేమెరామన్' ఎంతో చాకచక్యంగా ప్రతి ఫ్రేమ్ నిండుగా చిత్రీకరించాడు. కథానాయిక స్థానం ఆక్రమించగల అందమైన అమ్మాయి 'క్లోజప్స్' ఓ పాటలో చరణాలూ, తప్ప మిగతాపని పూర్తయింది.

"ఏం సార్! 'హీరోయిన్' వంటి పిల్ల ఇంకా రాలేదా?"— దర్శకు డరిచాడు.

"మనరాజు వెళ్ళాడు" —నిర్మాత నెమ్మదిగా అన్నాడు.

"వాణ్ణి నమ్ముకుంటే పని అయినట్లే... సరే యేం చేస్తాం? నౌ బ్రేక్" అని దర్శకుడు మరల కళ్ళు మూసుకున్నాడు.

*   *   *

కళ్ళు మూసుకొని ఆలోచించిన రాజు అడ్రసుల పుస్తకం జేబులో పెట్టుకుని, నాలుగుసందులు తిరిగి ఒక యింటిదగ్గర ఆగాడు. అది ఇల్లుకాదు కొబ్బరితడికలతో వేసిన పాక, 'పోలీస్ క్వార్టర్స్'లా వరసగా గదులూ, ముందునైపు కాళీగా ఉన్నాయి. రాజు ఒకవాటాముందు ఆగాడు అక్కడ నిలబడి — "మాధురీ!"— అని నెమ్మదిగా పిలిచాడు.

లోపలినుండి జవాబురాలేదు కాని, దగ్గు వినపడింది. అది మగగొంతుక "మాధురి ఇల్లు మారిపోలేదుకద. చెప్పలేం ఎప్పుడేం జరుగుతుందో సినిమా జాతకాలు సెకను సెకనుకూ మారిపోతూంటాయి,"—అనుకుంటుండగా ఓ పద్దెనిమిదేళ్ళ యువతివచ్చి తలుపు తెరిచింది.

ఆమె పూర్ణయౌవ్వనాన్ని — శరీర లావణ్యాన్ని, ధరించిన పాత పరికిణీ, వేసుకున్న చిరిగిన కండువా మరుగుపరచలేకపోతున్నాయి.

"రా! రాజూ!"— అందామె. ఆరడుగుల ఆ రాజు ఆచిన్న తడికలగుమ్మంలోంచి వంగి వచ్చాడు ఆమె చింకిచాపవేసింది. అతను కూర్చున్నాడు.

ఆ గదిలో యెడమ వయిపు మంచంమీదో రోగిష్టి ముసలివాడు పడుకొనియున్నాడు. కుడివైపు కర్రబల్లమీద ట్రంకు పెట్టివుంది. అక్కడే పౌడరు, అద్దం, దువ్వెన్నావున్నాయి. ఒకమూలగా పాత్రలున్నాయి

అది మాధురి ఆస్తి. మాధురి రాజువైపే చూసి నవ్వి— "ఇక్కడే ముంటాయనిమాస్తున్నావు. ఇంతకన్న మంచిమేడలు, భవనాలు చూసుంటావ్ కదూ" అంది. రాజు నవ్వాడు. తను యెందరినో యిలాంటి తడికల యిళ్ల

లోంచి మేడల్లోనికి మార్చాడు. ఎవరి అదృష్టం వారిది. ఎందరో పైకి వెళ్లారు కాని తను. వెళ్ల లేదు.

"నీవూ అలాగే పైకి వెళ్తావు" రాజు మాధురికి ఆశ కల్పిస్తూ అన్నాడు.

"అలా అనే ఇల్లూ వాకిలీ, అమ్మనూ, చెల్లెళ్ళనూ వదలి యిక్కడికి వచ్చాను. ఎప్పుడో ఒకప్పుడు పైకి వస్తాననే ఆశ తప్ప త్వరలో పైకి రావటానికే ఆసరాలేదు.. " మాధురి బాధగా అంది.

రాజు నవ్వాడు.

"మంచినీళ్ళు కావాలా? — "అంది. రాజు తలూపాడు. కావాలో అక్కర్లేదో మాధురి కర్థం కాలేదు అయినా తెచ్చి యిచ్చింది. మంచినీళ్ళు చేతి కందిస్తున్న ఆమె ముఖంలో ముఖం పెట్టి తీక్షణంగా చూశాడు. అలాంటి చూపుల కలవాటు పడ్డ మాధురి క్రింద పెదవిని పై పళ్ళతో నొక్కింది. రాజు ఆ కవ్వింపు భరించలేక మంచినీళ్ళు త్రాగే వంకతో దృష్టి మరల్చుకున్నాడు.

మాధురి వంటి యెందరో అందమైన యువతులు మద్రాసు వచ్చి, సినిమాల మోజులో తిరుగుతున్నారు. ఎందరో రాజు చేతుల్లో తార్చబడ్డారు. కొందరు పడతులు పడుపు వృత్తిలో స్థిరపడ్డారు. కొందరు సినిమా వేషాల కోసం తార్చపడ్తూనే యున్నారు.

"ఏం ఇలా వచ్చావ్? కాల్‌షీట్స్" మాధురి వాక్యం పూర్తి చేయకుండానే రాజు అందుకున్నాడు—

"కొత్త ప్రొడ్యూసర్ వచ్చాడు. మన పాలిటి కామధేనువులా కాల్‌షీట్ వేశాడు" — సున్నగా యున్న కంఠం వైపు చూసి తన బక్క కంఠం నలుపుకున్నాడు రాజు.

"తాతకు జ్వరం విపరీతంగా వుంది. ఆయాసం పెరిగింది ఎలాగ?" — మాధురి ఆయాసంతో పడుకుని, చికటి కళ్ళతో చూస్తున్న తాతవైపు చూచింది.

"ఏంటమ్మా! రాక రాక 'కాల్‌షీట్' వస్తేనాకు జ్వరంగుందని మానుకుంటావా? వెళ్ళు! సినిమా రంగంలో ముందు చూపేకాని వెనకంజ పనికిరాదు అవకాశం లేదని బాధ పడుతున్నదానివి వస్తే వదులు కుంటావా? నీవు మంచి నటివి కావాలి — వెళ్ళు"— తాత ఆయాసంగా అన్నాడు

మద్రాసులో ఏం చేయాలో తెలియక తిరుగుతున్న తనకు తాత సహాయమే గాక, ప్రోత్సాహమూ లభించింది. మాధురి యేమనలేకపోయింది.

"సందేహించకు మాధురీ, మంచి వేషం పాటమీద 'బిట్స్' కూడా ఉన్నాయి — రాజు నచ్చ చెప్పాడు. మాధురి కా వేషంలో మంచి గుర్తింపు వస్తుందనే ఆశ కూడా ఉంది అందమైన ఆడపిల్లలు చెడిపోకుండా సినీ రంగంలో పైకి రాలేరు కాని పైకి రాకుండా చెడిపోవడ మతను సహించలేడు

మాధురి యేమనుకుందో లేచి బట్టలు మార్చుకుంది

"ఇప్పుడదంతా యెందుకు వెళ్ళగానే 'మేకప్' వెంటనే 'షూటింగ్' - అన్నాడు రాజు తొందర చేస్తూ. మాధురి ఎంతో తృప్తితో కదిలింది. ఇద్దరూ కలిసి 'టాక్సీ' ఎక్కాక 'స్టూడియో' వైపు దూసుకుపోయింది.

'సెట్టింగ్'లో దర్శకుడు పులిలా ఆయాస పడుతున్నాడు. పరిశ్రమవల్లకన్న కోపంవల్ల ఆయనకు ఆయాస మెక్కువగా వుంటుంది.

'ఇలా ప్రతీ చిన్న విషయానికి ఆలస్య మవుతూ వస్తే, పని అసలే పూర్తి కాదు. మీకే నష్టం!"— దర్శకుడు నిర్మాత అదిరిపోయేటట్లు అన్నాడు.

కొత్త నిర్మాతల దగ్గర దర్శకుల ఆటలూ, ఆగడాలు సాగుతాయికాని పాతుకుపోయిన నిర్మాతల చేతుల్లో యీ దర్శకులు తొత్తులని తెలియని కొత్త నిర్మాతగారు పాపం సింహం ముందు లేడిలా అయారు. ఏదో చెప్పాలని యిబ్బందిగా 'పోజు' పెట్టారు. ఇంతలోనే 'టాక్సీ' లోంచి దిగిన రాజు గబ గబ 'సెట్' లోకి వచ్చాడు.

"సార్! అమ్మాయి బజే సీటయింది, రెండు వందలు కావాలిట" — అన్నాడు రాజు.

"అయిదు వందలన్నా యిస్తాను, ఎక్కడా అమ్మాయి?"

"టాక్సీలోఉంది, పదిరూపాయలు యివ్వండి— టాక్సీ ఖర్చులు." రాజు చేయి చాపాడు. నిర్మాత చిక్కముఖంపెట్టి పదికాగితం యిచ్చాడు.

'అనుభవం లేని నిర్మాత అనుభవమున్న ప్రొడక్షన్ మేనేజర్‌నైనా పెట్టుకోవాలి. లేకపోతే ఈ రంగంలో గుండుసూదికి పదిహేను రూపాయలు ఖర్చవుతుంటుంది.' అన్నట్లుచూచి రాజు వెళ్ళిపోయాడు.

ఈలోగానే దర్శకుని నయన చలనాన్ని అర్థం చేసుకున్న సహాయ దర్శకుడు టాక్సీదగ్గరకు వెళ్ళి మాధురిని 'మేకప్‌రూమ్‌'కు కు వెళ్ళమని హుకుం జారీచేసి వచ్చాడు.

"సార్! యాపిల్‌లాగుంది పిల్ల. బొత్తిగా 'క్లోజప్స్'కు నోచుకోని ముఖంలాగుంది. మనం బ్రహ్మాండంగా 'ఎక్స్ ప్లాయిట్' చేయవచ్చు" అన్నాడతను

ఎలా 'ఎక్స్‌ప్లాయిట్' చేయాలా అని దర్శకుడు ఆలోచనలో మునిగాడు.

'జిగేల్' మనిపించే నీలంరంగు దుస్తుల్లో ఆమె వయ్యారంగా నడిచివచ్చి దర్శకునకు వంగి నమస్కరించింది. ఎందరో యువతీ యువకులను దీవించిన ఆయన హస్తం ఆమెనూ దీవించింది.

ప్రప్రథమంగా ఆమెపై రెండు చెరణాలు చిత్రీకరించారు.

ప్రతిసారీ 'కెమెరామాన్' ఆమెదగ్గరకు వచ్చి పోజ్ కరెక్ట్ చేసేవాడు. దర్శకుడు విలాసంగా నవ్వేవాడు.

పల్లవిలో మాత్రం ఆమెకు రెండు 'క్లోజప్స్' వున్నాయి. ఇల్లువదలి మద్రాసు వచ్చాక ఆమెకు సినిమావారిచ్చిన క్లోజప్స్ ఆ రెండే. అయినా ఫర్వాలేదు. ఆ రెండు 'క్లోజప్స్' తన జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. తనకు నటజీవితంలో మంచి భవిష్యత్తుంటుంది అనే ఆనందపు టూహాలోచనలతో ఆమె ఉత్సాహంగా నటించింది నృత్య దర్శకుడు సైతం జబ్బచరిచి, అభినందించినట్లు ఆశీర్వదించాడు.

ఈసీన్ పూర్తయింది. రెండవసీన్‌లో మీరు పూర్తిగా నగ్నంగా నటించాలి సహాయ దర్శకుడు పిల్లిలా వచ్చి ఆమెచెవిలో వూదాడు.

ఆమె అదిరిపడింది. అర్ధనగ్న దృశ్యాలు కొందరే నటిస్తున్నారు. మరి తను పూర్తి నగ్నంగా నటించాలా? నటించనంటే.

సినీరంగానికి పనికిరానంటారు. కళాదృష్టిలో నగ్నానికీ అర్ధనగ్నానికి పెద్దతేడా యేమీ లేదంటారు.

'సెట్' లో అంతా నిశ్శబ్దమయింది. అటూ ఇటూ చూచింది మాధురి. 'ఎక్స్‌ట్రా' నటీ నటులు వెళ్ళిపోయారు. సాంకేతిక నిపుణులూ, లైటింగ్ వారూ వున్నారు. రాజు కనబడితే తా నీ వేషం వేయనని చెప్పి, వెళ్ళిపోదా మనుకున్న ఆమె ఆశ నిరాశ అయింది.

ఆమె భారంగా కనులుమూసుకుంది. రోగంతో తీసుకుంటున్న తాత ఇంటి అద్దెగురించి తొందర చేసే యింటి యజమాని ... నిత్య జీవితవసరాలు. అదీగాక రాకరాక వచ్చిన ..

ఎలాంటి వేషాలకయినా సిద్ధపడగలిగితేనే భవిష్యత్తుంటుంది. ఆమె తనను తాను సమాధాన పరుచుకుంది.

'ఏమమ్మా! రెడీనా?' దర్శకుడు అన్నాడు.

'యస్సార్'!

రకరకాల భంగిమల్లో ఆమె శరీర లావణ్యాన్ని చిత్రీకరించారు. ఆమె శరీరంలో ప్రతీ అంగుళాన్ని కెమేరా తనలో ఇముడ్చుకుంది.

ఇంతవరకు యే నటీ చేయని సాహసం చేసి, కొత్త యుగం సృష్టిస్తున్నానన్న వింత ఆనందం.

స్త్రీగా యే భారతీయ యువతీ చేయకూడని పని చేసానన్న వేదన, సిగ్గు.

మాధురిని ఉక్కిరిబిక్కిరి చేసాయి.

ఇక తను గొప్ప 'సెక్స్' తారగా వెలుగొందగలదు. ఆమె రకరకాల ఆలోచనలలోనే 'వర్క్' పూర్తిచేసింది.

ఆమె అందాన్ని చూచి చూచి అలసిన కళ్ళను మూసుకున్నాయి లైట్లు.

ఆమె బట్టలు వేసుకొని వచ్చి కుర్చీలో కూర్చుంది ఏదో పానీయ మిచ్చారు. గడ గడ త్రాగింది.

'చాలా డేరింగ్'గా చేసావమ్మా! నా తదుపరి చిత్రంలో కొంచెం పెద్ద పాత్ర యిస్తాను?' అన్నాడు దర్శకుడు, మాధురి విశాల నయనాలు ఆనంద విస్ఫారితా లయ్యాయి. చిరునవ్వు నవ్వింది.

'ఇక వస్తానండీ' ఆమె లేచి నిర్మాతకూ. దర్శకునకూ నమస్కరించి 'సెట్' బయటకు వచ్చింది. రాజు అక్కడ నలుపు కారు దగ్గర నిలబడి ఆమెకు స్వాగతం పలికాడు ఆమె వచ్చి కారులో కూర్చుంది.

పై వారం

జై ళైవ్, రాగ్గతి, బాణ,
రైనిఎన్, గ్గార్థరగ్గాణ
ముగ్గోగు కోంగ్య ర్రత
కాగ్గల 'ఇవిత్ర'కాగ్గొన్ను

ప్రత్యేకత!

జె. ఎమ్. టి. విజయవాడ

నాకు నవల రాయాలని ఉత్సాహంగా వుంది.

★ ఏ పనైనా ప్రారంభించడానికి ఉత్సాహం చాలు — సోదరీ, పూర్తి చేయడానికిమటుకు — దగ్గర దారి లేదు. శ్రమపడక తప్పదు.

డి. ఆర్. ఎస్. తెనాలి

మీ ఆడవాళ్ళంతా హక్కులు హక్కులు అంటారేగాని బాధ్యతలు తెలుసుకోలేని హక్కు లెందుకండి?

★ పోనీ, మీలాంటి పెద్దలు — ఆ బాధ్యత లేవో — కాస్త చెప్పకూడదా?!

వి. వి. సామర్లకోట

మీరు చాలా చురుకుగా సమాధానం యిస్తున్నారు. నా ఎం. బి. బి. ఎస్. పూర్తయిన తరువాత మీ మెదడు పరీక్షించా లనుకొంటున్నాను.

★ అప్పటికి బాగా ముసలిదాన్నయిపోయి — నీలాంటి కుర్ర డాక్టర్లని దొంగ డాక్టర్లేమోనని అనుమానించి — దగ్గరగా రానివ్వను!

యు. వి. ఆర్. ఆర్. జార్సుగూడా, ఒరిస్సా.

ఆడవాళ్ళ ఎంత చదువుకున్నా పొయ్యి వూద డానికే కద.

★ కాదు. చదువుకున్న ఆడదైతే — యిష్టం లేకపోతే పొయ్యి వూదడం మానవచ్చు. చదువు లేకపోతే అదేగతి!

ఎస్. ఎస్. ఆర్. హింగీర్

మీకు మూడు మైనస్‌లు. సుతులు లేనివారికి గతులు వుండవు.

★ చచ్చాక — ఈ శరీరాన్ని ఎవరు కాల్చేస్తే ఏమిటి.

వై. కె. ఎమ్. — విజయవాడ

మీ ధోరణి నాకేం నచ్చలేదు. మగాడికి మర్యాద యివ్వడం — ఆడదాని ధర్మం...

★ ఏ కాలంవాడివి బాబూ, కాలం మారింది. ఇప్పుడు మర్యాద యిచ్చిపుచ్చుకోవడమే ధర్మం.

## ప్రశ్నావళి — కె. రామలక్ష్మి

కె. టి. ఆర్. మాచర్ల

పరిస్థితుల ప్రాబల్యంవల్ల కొందరు నేరస్తులవుతారు. శిక్ష పూర్తయిన తరువాత వాడికి నేరస్తుడన్న భావంతో ఎక్కడా వుద్యోగా లివ్వరు. అటువంటప్పుడు వాళ్ళ తప్పనిసరై మళ్ళీ నేరం చేయవలసి వస్తుంది. ఇలా జరక్కుండా వుండాలంటే... ప్రభుత్వమే

★ ఒక కమిటీ వేశారట: మ్యా అర్ఫపురం నేరస్త కేంద్రాన్ని మార్చడానికి. కాని ఇప్పటిదాకా క్రియాత్మకంగా ఏం జరిగినట్టు లేదు — కుటుంబానికి రెండేసి ఎకరా లివ్వడం మినహా. చిన్న తరహా పరిశ్రమలు, యీ ప్రాంతంలో స్థాపించి అక్కడున్న వారికి ఉపాధి కల్పించకపోతే — వాళ్ళ మారడం అనేది — కుదరదు. ఎందుకంటారా? పొయ్యిలో పిల్లి లేవకపోతే — ఏ కుటుంబ పెద్ద చేతులు ముడుచుక్కూర్చుంటాడు — దొంగ అయినా దొర అయినా?!

వి. జె. ఎస్. భువనేశ్వర్

చదువుకు తెలివితేటలకు కల సంబంధం?

★ నిల్!

ఎస్. ఆర్. — వడివూడి

స్త్రీకి పుట్టినప్పటినుంచే పసుపు కుంకుమ పూలు వుంటాయికదా...

★ ఎవరు చెప్పారు? ఇప్పటిదాకా కర్ణుడు సహజ కుండలాలతో పుట్టాడని విన్నామేకాని ఏ ఆడపిల్లా — పసుపు కుంకుమ పూలతో పుట్టడం చూడలేదు. నేను చెప్పుకోగా వినలేదు!

టి. ఎస్. ఎస్. నరసారావుపేట

ఆడదాని హృదయం అతి కోమలం అంటారు కాని నేను తెలుసుకున్నాను — ఆడదాని హృదయం రాతిబండ కన్న కఠినమైనదని.

★ తెలుసుకున్న మనిషికి చెప్పడం దండుగే — కాని — ఆడదాని హృదయం పాషాణంగా మార్చుకోకపోతే కొన్ని సందర్భాలలో... క్షణం క్షణం చావాలిసిస్తుంది.

ఎం. జి. ఆర్. — రాయచోటి

జీవితం ఆనందంగా వుండాలంటే — ఎప్పుడూ నవ్వుతూ వుండాలి.

★ ఎప్పుడూ నవ్వుతూనేవుంటే — అదో పిచ్చి అంటారు! నిజానికి మనసు సంతోషంగా వుండడం సులభమే — కాని మనం ఎప్పుడూ పక్కవానికంటే ఎక్కువ సంతోషంగా వుండాలనుకుంటాం. ఇది ఎప్పుడూ సాధ్యంకానిది. ఎందుకంటారా? ఎప్పుడూ మనకంటే వాడే ఎక్కువ ఆనందంగా వున్నట్టు కనిపిస్తుంది మనకి!

వి. ఎస్. ఆర్. జి. — గుంటకల్

త్రేతాయుగంలో కైకేయి, ద్వాపరలో సత్యభామ...మీ అహంకారంముందు బలాదూర్ కదండీ?

★ కాని ఏం లాభం! కైకేయి సమయస్ఫూర్తి, సత్యభామ అలుక కాస్తైనా రాలేదే—నాకు అని బాధపడుతూంటాను.

జి. వి. కె. ఆర్. — హైదరాబాదు

పని జరగలేదే — ఎలా అన్న బాధ ఎలా తగ్గుతుంది?

★ ఏ పూట పని ఆపూట చేసి రేపు బాధ పడితే పని జరుగుతుంది. బాధా తగ్గుతుంది!

కె. పి. ఎమ్. — ఎమ్మిగనూరు

ఆడవాళ్ళని నమ్మకూడదంటారు...

★ ఎవరు?!

---

## వెండితెర బొమ్మ

రాజు ఆమె చేతిలో వంద రూపాయలు పెట్టాడు.

'ఏంటిది రాజా! నేను వేసిన వేషానికి మరొక నటి అయితే యెంత తీసుకుంటుంది?' — మాధురి గొంతు గద్గదమైంది, తను చేసిన పనికి తగిన ఫలితం రాలేదనే బాధ ఆమెది.

తన లోతు కళ్ళల్లోంచి రాజా మాధురి వైపు జాలిగా చూశాడు, కాని జాలి అనేది పైకి వ్యక్తమైతే ఆ రంగంలో అది యెంత పనైనా చేయిస్తుందని అనుభవం వల్ల నేర్చుకున్న రాజా తనను తాను సంబాళించుకొని పైకి పకపకా నవ్వాడు. మాధురి అసహ్యించుకుంది.

'మాధురీ! ఎవ్వరూలేక నీ దగ్గరకు రాలేదు. ఏదో పైకి వస్తావని పిలుచుకు వచ్చాను. ఎవరికైనా వళ్ళు అమ్ముకుంటే మాత్రం యింతకన్నా యెక్కువ వస్తుందా? ఇలా బిగిసిపోతే లాభం లేదమ్మాయ్!' రాజా అన్నాడు.

సహించలేని మాధురి కారులోపలకు తల తోసేసుకుంది. చవకబారు వాళ్ళతో వ్యవహారాలు యిలాగే ఉంటాయి. ఇంకా మాట్లాడ్తే రాజింకా యెలాంటి మాటలయినా అనగలడు. అనుకొంటుండగా కారు కదిలింది.

ఆ చిత్రం విడుదలయితే తనకు మంచి పేరూ వస్తుంది. ఎక్కువ వేషాలు వస్తాయి. తన కష్టాలు తీర్తాయి. కొంచెం హుందాగా బ్రతకవచ్చు. ప్రతి వాడిచేతా మాటలు పడక్కరలేదు. అదీగాక తనను హేళన చేసినవారే ఒకనాటికి తన కాళ్ళ దగ్గరకు వస్తారు. వారే అభినందన పత్రాలు చదువుతారు.

ఆ చిత్రం విడుదల రోజున పేపర్లలో ప్రకటనలు చూసింది. తన పేరు లేదు, బొమ్మ లేదు. మాధురి గుండెలో రాయి పడింది, మోసం చేసారనుకుంది.

క్రొత్త నటనికద అందుచేత వేయలేదని సమాధాన పరుచుకుంది. చిత్రం ఆమె చూసింది. తన పేరు లేదు, బొమ్మ లేదు. మాధురి గుండెలో రాయి పడింది. మోసం చేసారనుకుంది.

క్రొత్త నటనికద అంచేత వేయలేదని సమాధాన పరుచుకుంది. ఆమె పేరు 'టైటిల్స్'లో లేదు. ఆమె ముఖం కూడా ఒకసారే కనిపించింది.

కథానాయిక వేయనన్న దిగంబర దృశ్యాలకు తనను వాడుకున్నారని మాధురి గ్రహించింది. కాని ఆమె యేమీ బాధపడలేదు.

సామాన్య సంసారాలలో స్త్రీకి మూడు ముఖ్య రూపా లున్నాయి. ప్రేయసిగా, భార్యగా, తల్లిగా ఆమె రూపొందుతుంది. సినిమా రంగంలో కూడా ప్రతి నటికీ మూడు ముఖ్య వేషా లుంటాయి. కథానాయిక, వాంప్, లేకపోతే ద్వితీయ ప్రాధాన్యత గల పాత్రలు. ఇప్పుడు నాలుగవ రూపం గల పాత్రలు సినీ రంగంలో ప్రవేశించాయి.

ఆ పాత్రకు 'క్లోజప్స్' వుంటాయి. కానీ గుర్తింపు ఉండదు.

ప్రఖ్యాతులైన కథానాయికల అభిమానధనాన్ని కాపాడడానికి సినీ రంగంలో నారి పేరున ప్రజలకు అసభ్యత చూపడానికి కొత్త వృత్తి ప్రవేశించింది. ఆ వృత్తి తనతోనే ప్రారంభమైంది. మాధురి శుష్కంగా నవ్వి తన శరీరం వైపు చూసుకుంది.

మాంసలమైన దేహంలో మనస్సు యెక్కడుందనే ప్రశ్నకు సమాధానం దొరకలేదామెకు.